బంజారాహిల్స్‌లో కారు బీభత్సం

ఖైరతాబాద్, ఆగస్టు 31 : అతివేగంతో ఓ కారు అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిలకలగూడకు చెందిన అబ్బాస్ శుక్రవారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులతో కలిసి బార్కాస్‌లో ఓ వేడుకకు హాజరై తిరుగు ప్రయాణమయ్యారు. శనివారం తెల్లవారుజామున కారును వేగంగా నడిపిస్తూ ముందుకు సాగాడు. బంజారాహిల్స్ రోడ్ నం.2లోని లుంబినీ జువెల్ మాల్ వద్ద అదుపుతప్పి అక్కడే ఉన్న పలు వాహనాలను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో అబ్బాస్‌తో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ రంగారెడ్డి జిల్లా (ఇప్పుడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా), కీసర మండలం, రాంపల్లి గ్రామం, సర్వే నెం.223, ఉత్తరం మరియు పడమర వైపు భాగంలో, ఆవరణ నెం.12-11-100 కలిగిన, దానిపై పారిశ్రామిక భవనం మరియు షెడ్స్ బిల్టప్ ఏరియా 22886.50 చ.అ.తో, ఎక.1.24 గుంటలు (7744 చ.గజాలు) విస్తీర్ణపు పారిశ్రామిక భూమి (సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం: రవీంద్ర గోపాల్ వ్యవసాయ భూమి, తూర్పు: విక్రయదారు మిగిలిన భూమి, పడమర: 30' వెడల్పు రోడ్) ని తగిన మొత్తాన్ని చెల్లించి దాని అసలు యజమానులు అనగా మెసర్స్ శ్రీ సాయి రామ్ స్ట్రక్షర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని శ్రీ గారిపల్లి శ్రీనివాస్ తండ్రి శ్రీ సిద్ధ రాములు నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. నా క్లయింట్ కొనుగోలు చేసే పైన తెలిపిన సదరు ఆస్తికి సంబంధించి ఏవేని క్లెయింలను ఈ ప్రచురణ తేదీనుండి దిగువ సంతకందారుకు 10 రోజులలోగా తెలియజేయవల్సిందిగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది, లేనిచో పైన తెలిపిన సదరు ఆస్తిపై ఎలాంటి క్లెయింలు లేవని భావించబడును మరియు నా క్లయింట్ అమ్మకం లావాదేవీ పూర్తి చేసుకుంటారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయింలు అనుమతించబడవు.

సం/- ఎ.వి.ఎస్.ఎస్.ప్రసాద్, అడ్వొకేట్,
ఫ్లాట్ నెం.103, జగన్నాధ్ రెసిడెన్సీ,
విద్యానగర్, St.No.6, హైదరాబాద్-044,
సెల్ నెం.9849038467

పోలీసులను చూసి భయపడి..

భవనంపై నుంచి కిందికి దూకడంతో తీవ్ర గాయాలు

చీటింగ్ కేసులో నిందితుడికి వారెంట్ ఇచ్చేందుకు వెళ్లిన పోలీసులు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిందితుడు మృతి

బండ్లగూడ, ఆగస్టు 31 : చీటింగ్ కేసులో వారెంట్ ఇచ్చేందుకు వచ్చిన పోలీసులను చూసి నిందితుడు భవనంపై నుంచి దూకి పారిపోయేందుకు ప్రయత్నించిన క్రమంలో కిందపడి తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ సన్‌సిటీకి చెందిన సయ్యద్ అప్సరుద్దిన్(55) నకిలీ ధ్రువపత్రాలను తయారు చేసి విద్యార్థులకు అమ్మి వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో అతడిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటికే నిందితుడు అప్సర్‌పై పది కేసులు నమోదయ్యాయని తెలిపారు. కాగా అప్సర్ గతంలో టోలిచౌకి ప్రాంతంలో నివాసం ఉండేవాడు. పోలీసుల నుంచి తల దాచుకునే క్రమంలో సన్‌సిటీలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. శుక్రవారం పంజాగుట్ట పీఎస్ ఏఎస్సై రాంచందర్, కానిస్టేబుల్, రాజేంద్రనగర్ పోలీసులతో కలిసి నిందితుడి ఇంటికి వెళ్లారు. మొదట అప్సర్ భార్య అతడు లేడని తెలుపగా లోపల ఉన్న అప్సర్‌ను పోలీసులు గమనించారు. వారిని చూసిన నిందితుడు భయంతో భవనం పై నుంచి కిందకు దూకాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు.

తెలంగాణలో నూతన సోలార్ పాలసీ తేవాలి

టీజీ రెడ్‌కో వైస్ చైర్మన్, ఎండీ అనిలా వావిల్లను కలిసిన తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్ కుమార్ గౌడ్ తదితరులు

సిటీబ్యూరో, ఆగస్టు 31(నమస్తే తెలంగాణ): తెలంగాణలో అమలు చేయాల్సిన నూతన సోలార్ పాలసీపై కొత్తగా నియమితులైన టీజీ రెడ్ కో వైస్ చైర్మన్, ఎం.డీ అనిలా వావిల్లతో చర్చించామని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్ కుమార్ గౌడ్ తెలిపారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో సోలార్ విద్యుత్ ఎంతో కీలకమైన నేపథ్యంలో ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రెడ్ కో చైర్మన్‌ను కలిసిన వారిలో టీఎస్ఈఏ జనరల్ సెక్రెటరీ తాటి పాముల శ్రీహరిబాబు, సంయుక్త కార్యదర్శి బాబు నాయుడు, ఉపాధ్యక్షులు రాజేశ్ పరకాల, కార్యవర్గ సభ్యులు డాక్టర్ బద్రి నారాయణ పాల్గొన్నారు.

ఆగిపోయిన దివ్యాంగ విద్యార్థి జీవితం

సరైన వసతులు, సహాయకులు లేకపోవడం వల్లే..

విద్యార్థి మృతి చెందాడని ఆరోపణ

ఆమె జగన్ (ఫైల్)

మన్సూరాబాద్, ఆగస్టు 31: దివ్యాంగుల హాస్టల్‌లో సరైన వసతులు లేక ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఓ విద్యార్థి జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది. హాస్టల్‌లో సరైన వసతులు, సహాయకులు లేక పోవడం వల్లే విద్యార్థి మృతి చెందాడని విద్యార్థులు ఆరోపించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి శైలజాపురి కాలనీలోని దివ్యాంగుల వసతి గృహంలో సుమారు 60 మంది విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థులు హాస్టల్‌లో ఉంటూ సమీప కళాశాలలు, పాఠశాలల్లో ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. మరి కొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కాగా రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండలం, నల్లవారిపల్లె గ్రామానికి చెందిన ఆమె జగన్ (26) డిగ్రీ పూర్తి చేశాడు. జగన్ తండ్రి రామచంద్రయ్య సంవత్సరం క్రితం, తల్లి పెంటమ్మ మూడేండ్ల కింద చనిపోయారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్నింటిని అధిగమిస్తూ పుట్టెడు దుఃఖంలో ఉండి సైతం తన లక్ష్యాన్ని అందుకునే దిశగా ముందుకు సాగిన జగన్ గ్రూప్స్‌కు క్వాలిఫైడ్ అయ్యాడు. శనివారం ఉదయం 8:30 గంటలకు స్నానం చేసేందుకు వెళ్లిన జగన్ బాత్‌రూమ్‌లో అపస్మారక స్థితిలో పడి పోయాడు. గమనించిన విద్యార్థులు అతడిని చికిత్స నిమిత్తం వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పదిహేను నిమిషాల ముందు తీసుకువచ్చినట్లయితే జగన్‌కు ప్రాణాపాయం తప్పేదని వైద్యులు తెలిపారు. శ్వాస అందకపోవడంతోనే జగన్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థి అంత్యక్రియలను ఆటోనగర్‌లోని శ్మశానవాటికలో నిర్వహించారు.

వసతులు లేకే సహచరుడు మృతి..

శైలజాపురికాలనీలోని దివ్యాంగుల వసతి గృహంలో సరైన సదుపాయాలు లేక పోవడం వల్లే ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న దివ్యాంగ విద్యార్థి జగన్ మృతి చెందినట్లు తోటి విద్యార్థులు ఆరోపించారు. వార్డెన్, నర్సు రోజులో గంట పాటు వచ్చి వెళ్తారని, హాస్టల్‌లో వాచ్‌మెన్ లేడని తెలిపారు. దివ్యాంగులు ఉండే రెండంతస్తుల భవనంలో ఎవరైనా ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోతే ఆదుకునే సిబ్బంది ఎవరూ లేరని తెలిపారు. జగన్ బాత్‌రూమ్‌లో స్పృహ తప్పి పడిపోయినప్పుడు ఎవరూ గమనించలేదని, దివ్యాంగ విద్యార్థుల కోసం సహాయకులు ఉండి ఉంటే పరిస్థితి మరో లాగా ఉండేదన్నారు. దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే జగన్‌ను కోల్పోవల్సి వచ్చిందని చెప్పారు. జగన్ బాత్‌రూమ్‌లో పడిపోయినప్పుడు గమనించకపోవడం.. సమయానికి రవాణా సౌకర్యం, దివ్యాంగులమైన తమకు సహకరించేందుకు సిబ్బంది లేకపోవడంతో మిత్రుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు హెల్త్ చెకప్‌లు చేయించాలని ఎన్నో పర్యాయాలు విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

స్పందించని అధికారుల తీరుపై అసహనం

బండ్లగూడ, అగస్టు 31: ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాల్సిన అధికారులు, సిబ్బంది.. విషయాన్ని ఒకరు మరొకరికి తెలుపాలని ఉచిత సలహాలు ఇస్తుండటంతో ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సెట్ బ్యాకులు లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ఓ మహిళ కమిషనర్ శరత్‌చంద్రను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలోని బీ బ్లాక్‌లో మేము ఉంటున్న నివాసం పక్కనే ఓ బిల్డర్ అపార్ట్‌మెంటు కడుతున్నారని చెప్పారు. కాగా, భవన నిర్మాణ దారులు మా ఇంటి గోడకు దగ్గరగా సెట్ బ్యాకులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, నిర్మాణాన్ని ఆపాలని ఫిర్యాదు చేశామన్నారు. ఇదివరకే అధికారులకు ఫిర్యాదు చేశామని, అయిన అధికారులు పట్టించుకోక పోవడంతో మరోసారి వినతి పత్రం ఇచ్చామన్నారు. ఇందుకు స్పందించిన కమిషనర్ శరత్‌చంద్ర సెక్షన్ అధికారి శ్రీనివాస్‌ను కలవాలని సూచించినట్లు తెలిపారు. శ్రీనివాస్‌ను కలువగా ఇప్పుడు వర్షం వస్తుందని అక్కడ ఎవరు ఉండకపోవచ్చని సలహా ఇచ్చారు. అంతే కాకుండా అక్కడ ఏమైనా నిర్మాణాలు చేపడితే వెంటనే అర్జున్ అనే చైన్‌మెన్‌కు తెలుపాలని అతడి ఫోన్ నంబర్ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక అక్కడి నుంచి ఆమె వెళ్లిపోయింది.

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ): మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో పోలీసు సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు, యూనిసెఫ్ చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డా.డి జెలాలం టఫ్సే చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శనివారం ఇన్‌స్పెక్టర్ చంద్రబాబును సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, నూతన విధానాలు అవలంభించాలని సూచించారు.

పోలీసుల అదుపులో 'సహారా' కోటేశ్వర్ రావు

ఖైరతాబాద్, ఆగస్టు 31 : సహారా ఇండియా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ పేరుతో వేలాది మంది వద్ద కోట్లాది రూపాయల డిపాజిట్లు సేకరించి మోసగించిన విషయం విదితమే. ఈ కేసులో ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సంబంధించిన బాధితులు ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిపై వందలాది అభియోగాలు ఉండగా, తాజాగా ఇదే కేసులో జోనల్ మేనేజర్ రావిపాటి రామకోటేశ్వర్ రావును సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకొని సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో రామకోటేశ్వర్ రావు కీలకంగా ఉన్నారు. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం... రామకోటేశ్వర్ రావుపై సుమారు 15 వారెంట్లు జారీ అయ్యాయని, సోమవారం నిందితుడిని కోర్టులో ప్రవేశపెడుతామని తెలిపారు.

పాదచారిని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు..

ట్రైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 31: పాదచారిని ప్రైవేట్ బస్సు ఢీకొట్టడంతో ట్రైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్‌లోని ఓ ఫార్మా కంపెనీకి చెందిన బస్సు శనివారం రాత్రి కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్ర వైపునకు వస్తోంది. మార్గమధ్యలో హార్ట్ అండ్ స్పైసీ హోటల్ ఎదుట సుమారు 30 నుంచి 35 ఏండ్ల గుర్తు తెలియని పాదచారిని ఢీకొట్టింది. దీంతో బస్సు ట్రైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యంగా..అతివేగంగా బస్సు నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శిక్షణ పొందిన తమిళ నాడు ప్రభుత్వ ఆంకాలజిస్టు బృందాలతో బసవతారకం సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ టి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, తదితరులు

గైనకాలాజికల్ క్యాన్సర్ చికిత్సకు నూతన అధ్యాయం

బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.సుబ్రహ్మణ్యేశ్వర రావు

జూబ్లీహిల్స్, ఆగస్టు 31: దేశంలోని ప్రభుత్వ దవాఖానలలో గైనకాలాజికల్ క్యాన్సర్ చికిత్సకు నూతన అధ్యాయానికి అడుగులు పడుతున్నాయని బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ మెడికల్ డైరెక్టర్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ టి.సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు. ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆఫ్ జపాన్ (ఐడీసీజే), జపాన్ అంతర్జాతీయ సహకార ఏజెన్సీ (జికా) సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో తమిళనాడు ప్రభుత్వ వైద్యశాలలకు చెందిన ప్రముఖ ఆంకాలజిస్టు బృందాలకు ఆగస్టు 5 నుంచి ఇచ్చిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి నైపుణ్యాన్ని అందించడం వలన ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గైనకాలాజికల్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఎంతో సాంత్వన చేకూరుతుందన్నారు. జపాన్ అంతర్జాతీయ సహకార ఏజెన్సీ సహకారంతో తమిళనాడు కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ ఎన్‌సీడీ నియంత్రణ ప్రాజెక్ట్‌లో భాగంగా సంబంధిత రాష్ట్రంలో క్యాన్సర్ నివారణ, నియంత్రణకు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న అమర్ సొసైటీ ప్రతినిధులు

వాల్టా చట్టానికి ముందే అమర్ సొసైటీ ఏర్పడింది

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను ఆక్రమించ లేదు: సొసైటీ ప్రతినిధులు

కొండాపూర్, ఆగస్టు 31: వాల్టా చట్టం అమలులోకి రాక ముందే అన్ని శాఖల అనుమతులు తీసుకుని ఇండ్లు కట్టుకుని ఉంటున్నామని మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి గోపాల్‌రెడ్డి తెలిపారు. అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని వివరాలు వెల్లడించారు. 1959వ సంవత్సరంలో వ్యవసాయ పట్టా భూమిగా ఉన్న ఈ స్థలాన్ని, 1989లో అమర్ సొసైటీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నామని తెలిపారు. 1991లో 185 ప్లాట్లతో హుడా అనుమతి కోసం వెళితే, చెరువు వైపు ఉన్న ప్లాట్లను పార్కు, వాకింగ్ ట్రాక్, ఇతర అవసరాల కోసం వదిలేసి 140 ప్లాట్లతో 1995లో లే అవుట్‌కు అనుమతులు ఇచ్చారు. అప్పటి నుంచి కాలనీలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా రిజిస్ట్రేషన్ చేసుకుని బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, అన్ని శాఖల అనుమతులు పొంది ఇంటి నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం, రెవెన్యూ అధికారులు వచ్చి మీ ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్నాయంటూ నోటీసులు ఇవ్వడం ఏమిటి? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, ప్రభుత్వం మారినప్పుడల్లా రూల్స్ మారుతాయా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్.అపర్ణ

మహిళలపై లైంగిక హింస పెరిగింది

చిక్కడపల్లి, ఆగస్టు 31: రాష్ట్రంలో, దేశంలో మహిళల గొంతు నొక్కడానికి ప్రభుత్వాలు చూస్తున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జాతీయ అధ్యక్షురాలు డాక్టర్.అపర్ణ అన్నారు. దేశంలో మహిళల పై లైంగిక హింస పెరిగిందన్నారు. పీఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభల ప్రారంభ సందర్భంగా శనివారం వీఎస్టీ నుంచి ఇందిరా పార్క్ వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ అనంతరం ధర్నాచౌక్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షురాలు అపర్ణ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దుతున్నదని మండిపడ్డారు. ఇది మహిళలపై అత్యంత ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిర్భయ హత్య అనంతరం పోరాటం చేసి చట్టాలు తెచ్చుకున్నా.. లైంగిక వేదింపులు ఆగట్లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలి హత్య.. కుట్రతోనే జరిగిందని ఆరోపించారు. ఇందులో ప్రభుత్వాలు, రాజకీయాలు చేస్తూ సరైన చర్యలు తీసుకోవట్లేదన్నారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పీఓడబ్ల్యూ ఏపీ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.అనసూయ, డాక్టర్ సరిత, ఎం.జ్యోతి, పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీత, హరిత, కావేరి, వి.సంధ్య పాల్గొన్నారు.

త్వరలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్

సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, చిత్రంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

సుల్తాన్ బజార్, ఆగస్టు 31: రాబోయే రోజులలో గెజిటెడ్ అధికారుల నుంచి నాల్గవ తరగతి వరకు ఉద్యోగుల అని సమస్యలు పరిష్కరించబడుతాయని, ఉద్యోగులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. ఈ మేరకు శనివారం పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీజీవో, టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే ఉద్యోగ జాక్ లక్ష్యమని పేర్కొన్నారు. 205 ఉద్యోగ సంఘాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

మధురానగర్ కానిస్టేబుల్ పై వేటు

వెంగళరావునగర్, ఆగస్టు 31: మధురానగర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ డి.తిరుపాల్ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 28న మధురానగర్ పోలీసు స్టేషన్‌లో జరిగిన రోల్ కాల్ మీటింగ్‌కు అలస్యంగా వచ్చిన కానిస్టేబుల్ డి.తిరుపాల్ నాయక్ పై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీపీ పై కానిస్టేబుల్ ఎదురు తిరిగిన విషయం విదితమే. అంతర్గత విచారణ జరిపి సీపీకి అధికారులు నివేదిక సమర్పించారు. దీంతో కానిస్టేబుల్ తిరుపాల్ నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

PACKERS & MOVERS



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

★ఈశ్వర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్: 24/7 వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపనికి, వంటపనికి, పిల్లలను చూసుకోవడానికి (M/F) వర్కర్స్‌ను మీ ఇంటికి పంపించగలము. Ph: 8374551099, 8977641099. NT-331678

ADMISSIONS

★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874. NT-333107-All

PLOT FOR SALE



★4th సిటీ (ఫ్యూచర్ సిటీ)గా అభివృద్ధి చెందు శ్రీశైలం హైవేలో, మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూర్ మీర్‌ఖాన్‌పేటలో అతి తక్కువ ధరలో ప్లాట్లు కలవు. Cont: 8008091512. NT-332641

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ